TIMES OF VARTHA (18-07-2025)_times of varha main (13-2).qxd 7/18/2025 6:41 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ శుక్రవారం, 18 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 355 పేజీలు 08 వెల : 6/-



## రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పు..

# లేదంటే కోర్టుకు లాగుతా

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి ఫైరయ్యారు. తనపై సిఎం తప్పుడు ఆరోపణలు చేశారని.. అందుకు క్షమాపణలు చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో సిఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ స్పందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌ల పేరుతో అబద్దాలు ఆడుతున్నాడు. నాపై చేసిన అసత్య ఆరోపణలపై క్షమాపణ చెప్పాలి.. లేదంటే కోర్టులకు లాగుతా. చిట్‌చాట్‌లో నా మీద ఆధారాలు లేని ఆరోపణలు చేయడానికి ఢిల్లీకి వెళ్తున్నాడు. నా మీద డ్రగ్స్ కేసుల్లో దర్యాప్తు జరుగుతోందని చెప్పాడు. రేవంత్ రెడ్డిని నేను సూటిగా అడుగుతున్నా.. నా మీద ఏదైనా డ్రగ్స్ కేసు అయ్యిందా?, నీ దగ్గర కనీసం ఒక చిన్న రుజువు అయినా ఉందా?. నాకు డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్నట్లు ఏమైనా ఆధారాలు ఉన్నాయా?.. దమ్ముంటే వాటిని బయటపెట్టాలని సిఎం రేవంత్ కు సవాల్ చేస్తున్నా. చట్టపరమైన జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి రేవంత్ రెడ్డి ఈ చిట్‌చాట్‌ల ముసుగులో వ్యక్తిత్వ విధ్వంసానికి పాల్పడుతున్నాడు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కేసీఆర్ తెలంగాణ ద్రోహి

- స్థానికంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం
- గంజాయి బ్యాచ్ వ్యాఖ్యలు పట్టించుకోం
- లోకేష్‌తో కేటీఆర్ ఎందుకు భేటీ అయ్యారు?
- బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించాలి :
- ఢిల్లీ మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి



**న్యూఢిల్లీ :** బీఆర్ఎస్ హయాంలో కృష్ణా బేసిన్‌లో ఏపీకి 4.1 టీఎంసీలు ఉంటే, రాయలసీమకు శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా 9.6 టీఎంసీలను మళ్లించారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2004-2014 కాంగ్రెస్ హయాంలో రాయలసీమకు 728 టీఎంసీలు పోతే, 2014-23 వరకు 1,200 టీఎంసీలు తరలించారని గుర్తుచేశారు. కేసీఆర్ తెలంగాణ ద్రోహి అనడానికి ఇది సరిపోతుంది. ఇప్పుడు రాయలసీమకు నీళ్లు ఆపి, శ్రీశైలం బ్యాక్ వాటర్ ఆపేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుచేస్తున్నట్లా? దీనిపై కేంద్రం, ఏపీతో చర్చకు పోకపోతే, ఎర్రవల్లి ఫాం హౌస్‌కు పోవాలా? అని ఎద్దేవా చేశారు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో అప్పట్లో రెండుసార్లు కేసీఆర్, హరీశ్‌రావులు పాల్గొన్నారు. ఇప్పుడు మేం పాల్గొన్నాం.దీంటో తప్పేముంది? లోకేశ్‌తో కేటీఆర్ భేటీలో ఆంతర్యమేంటి? తాను ఏపీ సీఎంతో అధికారికంగా చర్చల్లో పాల్గొంటే తప్పుబడుతున్న కేటీఆర్, అసలు ఆ రాష్ట్ర మంత్రితో చీకటి భేటీలో ఎందుకు పాల్గొన్నారు? హైదరాబాద్‌లో మూడు సార్లు లోకేశ్‌తో కేటీఆర్ భేటీ కావడం వాస్తవం కాదా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ నేతలు ఎందుకు తప్పుపట్టట్లేదు. ఈ విషయంలో ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం మాకేం లేదు. హైకోర్టు నేతృత్వంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు ఫోన్ ట్యాపింగ్ కేసును రాష్ట్ర హైకోర్టు సుమోటోగా తీసుకొని మానిటరింగ్ చేస్తోందని సీఎం చెప్పారు. గతంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా తన ఫోన్ ట్యాప్ అయిందన్న కిషన్‌రెడ్డి ఇప్పటి వరకు ఎందుకు ఫిర్యాదు చేయలేదో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రస్తుతం ఈ కేసులో కేసీఆర్‌ను కాపాడేందుకే కేంద్రానికి ఫోన్ ట్యాపింగ్ కేసు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. 'కేంద్ర విదేశాంగ శాఖ, ఇతర శాఖల వల్లే ఈ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్‌రావును తీసుకు రావడంలో ఏడాదిన్నర ఆలస్యమైందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును కేంద్రానికి అప్పగించాలని కోరుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలో కీలక కేసులన్నీ ఈడీకి అప్పగిస్తే ఏం చేసిందని ప్రశ్నించారు. గొర్రెల స్కీం, ఈ ఫార్ములా రేసు సహా ఇతర కేసులన్నింటిని ఈడీ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులకు సంబంధించి అడిగిన అన్ని వివరాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించామని చెప్పారు. అయినా ఇప్పటికీ కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు. కాళేశ్వరం ఇంజనీర్ల అక్రమ సంపాదన ఏంటనేది ఏసీబీ దాడులతో ప్రజలకు అర్థమవుతున్నదని అన్నారు. కొట్లాట నా చివరి అస్త్రం. ఇదే ధోరణిలో కేంద్రం, పొరుగు రాష్ట్రం ఏపీతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాం. కొట్లాడుకుంటూ పోతే ప్రజలకు నష్టం. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని ఆ వివరాలు వెల్లడించారు. కేటీఆర్‌ది గంజాయి బ్యాచ్. ఆ బ్యాచ్ సవాల్ విసిరితే

మిగతా 6లో..



## ఆయిల్ ఫామ్ సాగుతో రైతు భవిష్యత్తుకు భరోసా

### ఆయిల్ ఫామ్ సాగుతో తెలంగాణ పచ్చబడాలి

### రైతుల ఆదాయం పెరగాలి.. ఆనందంగా ఉండాలి..

### మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


ఆయిల్ ఫామ్ సాగుతో రైతు భవిష్యత్తుకు భరోసా ఉంటుందని, ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ పచ్చబడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వర్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ శివారులోని ఏనుగు రామారావు వ్యవసాయ క్షేత్రంలో 50 ఎకరాల్లో "మేగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్" కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభించి.. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల ప్రసంగించారు. తొలుత ఆయిల్ ఫామ్ సాగు చేసి ఆదాయం పొందుతున్న రైతులతో ముఖావఖి నిర్వహించి.. రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతు ఆదాయం వచ్చే పంటలపై దృష్టి సారించాలన్నారు. వర్షాలు ఉన్నా లేకున్నా,

మిగతా 5లో..

# డబ్బు ఇచ్చుకో.. రిజిస్ట్రేషన్ చేసుకో?

- యథేచ్ఛగా ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన..
- అవినీతి తాండవిస్తున్నట్లు ఫిర్యాదుల పరంపర
- బీబీనగర్ సబ్ రిజిస్టార్ కార్యాలయం పై ఏసీబీ ఉన్నత అధికారుల మెరుపు దాడి రూ.61430ల స్వాధీనం
- నిబంధనలకు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్‌లు, సంవత్సరాలు గడిచిన లబ్ధిదారులకు రిలీజ్ కానీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు
- 10 గంటల పాటు సోదాలు
- బీబీనగర్ సీనియర్ అసిస్టెంట్ ఇంచార్జ్ సబ్ రిజిస్టర్‌గా, భువనగిరి సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహణ
- డబ్బులు ఇస్తే ప్రభుత్వ భూములైన... వక్ఫ్ బోర్డు భూములైన రిజిస్ట్రేషన్లు?
- సర్వేనెంబర్ 963 వక్ఫ్ బోర్డు భూమిపై ఒకే ఇంటి నెంబర్ పై ఒకే రోజు 11 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు? రీ రిజిస్ట్రేషన్లు!
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, భువనగిరి ఆర్‌డిఓకు ఫిర్యాదులు





ఉమ్మడి నల్గొండ జిల్లా అవినీతి నిరోధక శాఖ డిసిపి జగదీష్ చంద్ర

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి ఖాజా భాయి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అవినీతికి పాల్పడుతూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు అందుకున్న ఫిర్యాదుల ఆధారంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అవినీతి నిరోధక శాఖ డిసిపి జగదీష్ చంద్ర నేతృత్వంలో పక్కడ బందీగా రీక్కి నిర్వహించి గురువారం మధ్యాహ్నం మెరుపు దాడి నిర్వహించారు. కార్యాలయ గేటుకు తాళం వేసి తమ స్వాధీనంలో తీసుకున్నారు. కార్యాలయం లోపల అధికారులతో పాటు అనధికారిక విధులు నిర్వహిస్తున్న 12 మంది డాక్యుమెంట్ రైటర్లు స్థిరాస్తి డాక్యుమెంట్ల తో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు, వారి నుండి రూ.61,430లను స్వాధీనం చేసుకున్నట్లు మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. బీబీనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం అవినీతి అక్రమాలకు అడ్డగామారినట్లు, ఫిర్యాదుల రూపంలో తమ దృష్టికి వచ్చినట్లు, అంతేగాక కొన్ని సంవత్సరాల క్రితం స్థిరాస్తి డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు అయినప్పటికీ లబ్ధిదారులకు రిలీజ్ చేయకుండా తమ వద్దనే ఉంచుకున్న కొన్ని వందలాది డాక్యుమెంట్ల పై అధికారులు సోదాలు నిర్వహించి స్వాధీనపరచుకున్నట్లు సమాచారం. బీబీనగర్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో యూడీసీగా గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఇన్‌చార్జి సబ్ రిజిస్టర్‌గా విధులు నిర్వహించిన పదవి కాలంలో, అదేవిధంగా భువనగిరి ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా పదవి బాధ్యతలు నిర్వహించిన సమయంలో దోసపాటి శ్రీవాణి చేసిన స్థిరాస్తి డాక్యుమెంట్ లపై ఆరా తీస్తున్నట్లు విశ్వసినీయ సమాచారం. ఎండోమెంట్, వక్ఫ్ బోర్డ్, శిఖరం, బంచిరాయి, పోరంబోకు, గ్రామ కంఠం, నాలా లపై వెలిసిన ప్లాట్ల పై నిబంధన వ్యతిరేకంగా ఎల్ ఆర్ ఎస్ నిబంధనలకు ఉల్లంఘించి పొందిన ఇంటి నెంబర్లతో చేసిన స్థిరాస్తి డాక్యుమెంట్ లపై అవినీతి నిరోధక అధికారులు క్షుణ్ణంగా సుధా నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత కొన్ని సంవత్సరాల క్రితం రిజిస్ట్రేషన్లు అయిన డాక్యుమెంట్లను లబ్ధిదారులకు అందజేయకుండా కార్యాలయంలో ఎందుకు ఉంచుకున్నారన్న ప్రశ్నకు అధికారుల నుండి ఎటువంటి సమాచారం రాకపోవడమే గాక వారి వ్యవహార శైలి అధికారులకు విస్తూపోయే విధంగా కనిపించినట్లు తెలిసింది. అంతేగాక గత కొన్ని రోజుల క్రితం బీబీనగర్ సబ్ రిజిస్టర్ గా విధుల్లో చేరిన పాటికొండ నరేష్ వివరాలు వ్యవహార శైలిపై, అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆరా తీసినట్లు తెలిసింది. కార్యాలయంలో గత కొంతకాలంగా సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, ప్రభుత్వ కార్యాలయం

మిగతా 7లో..



## లొంగిపోయిన మావోయిస్టు ముఖ్యనేతలు

### జనజీవన స్రవంతిలోకి మాల సంజీవ్, పెరుగుల పార్వతి

### రాచకొండ పోలీస్ కమిషనర్ సమక్షంలో లొంగుబాటు

### మిగిలిన వారు కూడా బయటకు రావాలి: సీపీ సుధీర్‌బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మావోయిస్టు సీనియర్‌నేతలు దండకారణ్య స్పెషల్ జోనల్ సెక్రటేరియట్ సభ్యుడు మాల సంజీవ్ అలియాస్ అశోక్ అలియాస్ లెంగు దాదా (62), ఆయన భార్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పెరుగుల పార్వతి అలియాస్ దీనా(50) రాచకొండ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గురువారం రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎల్బీనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాట చేసి, వివరాలు వెల్లడించారు. మావోయిస్టు సిద్ధాంతానికి కాలం చెల్లడం, అనారోగ్య సమస్యల కారణంగానే వారు లొంగిపోయినట్టు చెప్పారు. మావోయి జం వీడి జనజీవన స్రవంతిలో కలిసిన వారికి ప్రభుత్వ అందిస్తున్న సహకారం, కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవనం గడుపాలనే ఉద్దేశంతో ఇరువురు బయటకు వచ్చినట్టు వెల్లడించారు. ఇతర మావోయిస్టులు కూడా తిరిగి గ్రామాలకు రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుంచి పునరావాస పథకం కింద లభించే ఫలితాలు అందిస్తామని చెప్పారు. సంజీవ్ స్వస్థలం మేడ్చల్ జిల్లా యాప్రాల్. 1980లో సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్‌లోని జననాట్య మండలిలో గద్దర్ నేతృత్వంలో చేరి, 1986 వరకు పనిచేశారు. 16 రాష్ట్రాలలో పీపుల్స్‌వార్‌లో రిక్రూట్‌మెంట్‌కు యువతను ఆకర్షించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గద్దర్ ముఖ్య అనుచరుడిగా గుర్తింపు పొందారు. ఈ సమయంలోనే 1982లో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రాంతానికి చెందిన పంజాల సరోజ అలియాస్ విద్యను వివాహం చేసుకున్నారు. 2002లో ములుగు జిల్లాలోని అయిలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో ఆమె మరణించారు. 2007లో పెరుగుల పార్వతిని పెండ్లి చేసుకున్నారు. వీరిద్దరూ చైతన్య నాట్యమంచ్ ఆధ్వర్యంలో దండకారణ్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ గిరిజనులను మావోయిస్టు పార్టీవైపు మళ్లించడంలో కీలక పాత్ర పోషించారు. సంజీవ్‌పై రూ.20లక్షల రివార్డు ఉంది. నాగర్‌కర్నూల్ జిల్లా వంకేశ్వరం గ్రామానికి చెందిన పెరుగల పార్వతి 1992లో పీపుల్స్‌వార్ గ్రూప్‌లో అప్పర్ ప్లాటూన్ దళంలో చేరారు. ఆ తర్వాత వివిధ హోదాల్లో పని చేశారు. 2007లో మాల

మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## చిన్నారికి ఆశీర్వచనాలు.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందినబిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటేశ్వరరావు మనవుడు పుట్టినరోజు సందర్భంగా పలువురు ఆశీర్వాదం అందజేసినారు. కార్యక్రమంలో డీసీసిబి సెక్రటరీ కనపర్తి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు అంబటి శాంతయ్య, అంబటి వెంకటేశ్వరరావు, ఆలస్యం రవి, తోట కూరి వెంకట నరసయ్య, ఆలస్యం బసవయ్య, నన్నక అప్పారావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, సామినేని అప్పారావు, ఎల్లంపల్లి చిన్న అప్పారావు, మండేపూడి మదన్, ఆలస్యం శ్రీను, ఆలస్యం శంకర్ , నెల్లూరి రమేష్ ,ఇమ్మడి కాశయ్య, , తోటకూరి సత్యం, కిలారి చంద్రశేఖర్ ,ముత్తినేని వెంకటేశ్వరరావు, బొర్రా ప్రసాద్ , వెచ్చ మంగపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో అధికారులు, నాయకులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి, ముగ్గులు పోయటం చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు మాట్లాడుతూ.ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.మడుపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సోంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చు తుందన్నారు.. లబ్ధిదారులకు విడతల వారీగా రూ.5లక్షల సాయం అందనుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ అరుణ, గ్రామ కార్యదర్శి, చెన్నకేశవస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల పరిధిలోని రామకృష్ణపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శెట్టి మోహన్ రావు సతీమణి అన్నపూర్ణ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించార కార్యక్రమంలోఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, మండల సేవదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులు సమాజం పట్ల బాధ్యతయుతంగా మెలగాలి

### తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి .

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఖమ్మం జిల్లా చింతకాని మండలం పరిధిలోని స్థానిక నర్సిపురం గ్రామానికి చెందిన న్యూస్ రిపోర్టర్ గొర్రెముచ్చు కరుణాకర్ గురువారం చింతకాని మండలం ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల రెవెన్యూ ఆఫీసర్ టీ. కరుణకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి క్యాలెండర్ ను బహుకరించి అనంతరం స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు సమాజం పట్ల నూతన అంశాలను ఉత్తేజపరుస్తూ మండల ,గ్రామాలలో ఎప్పటికప్పుడు ముందడుగు వేస్తూ నూతన సమాచారాన్ని సేకరించి విలేకరులు తనదైన శైలిలో సమాజాభివృద్ధిలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజల పట్ల సేవా భావంతో వారధిగా ఉంటూ అభివృద్ధికై కృషి చేస్తూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, నిర్భయంగా, న్యాయ, అన్యాయాల పై ప్రశ్నిస్తూ కలం గళం, మంచి కరదీపిక తో కొత్త అంశాలను వెలుగు తీసుకొని రావాలనీ మండల అభివృద్ధిపై తోడ్పాటు అందించాలని కోరినారు.

# సకాలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

### డి ఈ శ్రీనివాస్ రెడ్డి .

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని డీ శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గురువారం పందిళ్ళపల్లి రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై అవగాహన కల్పించారు. లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణం చేపట్టి ఆరు నెలల్లోపు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలియజేశారు. రెండు, మూడు రోజుల్లో ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోయాలని వెంటనే నిర్మాణం చేపట్టి బేస్మెంట్ను పూర్తి చేయాలని, వేస్మెట్ నిర్మాణం పూర్తయిన వెంటనే లబ్ధిదారులకు నగదు బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం లెంటల్ లెవెల్, స్లాబ్ నిర్మాణం, ప్లాస్టింగ్ పూర్తయిన వెంటనే దశలవారీగా ఇంటి నిర్మాణాన్ని ఆన్లైన్లో నమోదు చేసి నగదును జమ చేయడం జరుగుతుందని అవగాహన కల్పించారు.ఇంటి నిర్మాణం మొదలు పెట్టిన వెంటనే ప్రభుత్వం అందించే ఇసుక కూపన్ల ద్వారా ఇసుకను సమకూర్చుకోవాలని, ప్రభుత్వం అందించే ఐదు లక్షలతోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసి లబ్ధి పొందాలని తెలియజేశారు.పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చటంలో అధికారులు,ఇందిరమ్మ కమిటీ మెంబర్లు సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు అండగా నిలవాలన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైతే డ్వాక్రా గ్రూపుల్లో ఉన్నవాళ్లకు ఒక లక్ష రూపాయలు రుణ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరావు లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం పై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. లబ్ధిదారులు ఎవరు అప్పు చేయకుండా ప్రభుత్వం అందించే 5 లక్షల తోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుప్రియ, పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, మేస్త్రీలు, గాంధీనగర్, పందిళ్ళపల్లి, బొప్పారం, జగన్నాధ పురం, మత్కేపల్లి, తిరుమలపురం గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాణాపురంలో ముగ్గుల కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని (ముదిగొండ)



బాణాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో ఇందిరమ్మ ఇల్లు మేడి సుధాకర్ కు సాంక్షన్ అయిన సందర్భంగా ముగ్గుల కార్యక్రమంలో భాగంగా బాణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారు ఉన్నం పూర్ణచంద్రరావు ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరావు , మాజీ సర్పంచ్ ఆవుల రమా లక్ష్మారెడ్డి , సిపిఎం గ్రామ సెక్రెటరీ చింతకాయల రామారావు, బాణాపురం గ్రామ జోన్ ఇంచార్జ్ పందిరి అంజయ్య ,ముదిగొండ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వారు భూక్య ధర్మానాయక, ముదిగొండ మండలం ఉపాధ్యక్షులు వారు వట్టికూటి వెంకటేశ్వర్లు, మాజీ గ్రామ ఉపాధ్యక్షులు వెంకటప్పయ్య , సీనియర్ నాయకులు మొక్క వెంకన్న , యంగ్రాతి వెంకటేశ్వర్లు , తేజ వత్తు సూర్య ,యూత్ గుండు వెంకటేశ్వర్లు , మల్లికార్జున్ , సిపిఎం గ్రామ సీనియర్ నాయకులు వత్సవాయి సైదులు,సిపిఎం గ్రామ నాయకులు మేడి రవి,లక్ష్మీనారాయణ,మెట్టి రమేష్ , గార్లపాటి శ్రీకాంత్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్రి వెంకన్న,కారంగి సాయి తదితరులు పాలుగోన్నారు.

## జాన్కంపేట్ శివారులో చిరుత పులి కలకలం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ శివారులో చిరుత పులి సంచారం స్థానిక ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించింది. బుధవారం అర్ధరాత్రి వెల్మల హన్మాండ్లు అనే రైతు పశువుల పాకలోకి దూరిన చిరుత పులి, మేకలపై దాడికి దిగింది. ఓ మేకను నోటకరచుకుని అడవిలోకి వెళ్లిపోయింది. మరుసటి ఉదయం పశువుల పాక వద్ద అసామాన్యమైన దృశ్యాలను గమనించిన రైతు, తన సీసీ కెమెరా ఫుటేజ్ను పరిశీలించగా చిరుత పులి మేకను ఎత్తుకెళ్లిన దృశ్యాలు స్పష్టంగా రికార్డయ్యాయి. వెంటనే ఈ ఘటనను అటవీశాఖ అధికారులకు నివేదించారు పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పోచారం, జాన్కంపేట్ గ్రామాల రైతులు, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. చిరుతను పట్టుకునేందుకు బోన్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. గ్రామ శివారులో చిరుత సంచారం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది.

# రైతులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

జిల్లాలో ముందస్తుగా వర్షాలు కురవడం వల్ల రైతాంగం ముందస్తుగానే వ్యవసాయాన్ని ప్రారంభించారు. కానీ జూన్, జూలై మాసాల్లో మన జిల్లాలో వర్షాభావ పరిస్థితి ఏర్పడింది. పైర్ల పెరుగుదల ఆగిపోయింది. వేసిన పత్తి మొక్కజొన్న పెసర తదితర పంటలు ఎదుగుదల లేక గెడ్సవారినాయి బావులు కింద చెరువుల కింద వరి నాట్లు వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పైర్లను వేపుగా పెంచుకోనటానికి రైతాంగానికి ఎరువుల అవసరం ఉన్నది. అరకొరగా కురుస్తున్న వర్షాలకు ఎరువులు వేద్దామంటే రైతాంగానికి ఎరువుల దొరకని పరిస్థితి ఏర్పడింది .ప్రధానంగా యూరియా కొరత రైతాంగాన్ని పట్టిపీడిస్తుంది. ఇదే అదనగా వ్యాపారస్తులు బ్లాక్ మార్కెట్కు యూరియాని తరలిస్తున్నారు. అధిక రేట్లకు అమ్ముతున్నారు భారత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకునేదాన్లో భాగంగానే దేశంలో ఎరువుల కొరత సృష్టించబడుతుంది. దీన్ని వ్యతిరేకించవలసిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ముందు సాగిలపడుతుంది. తెలంగాణ రైతాంగానికి అవసరమైన ఎరువులను కేంద్రం నుండి పొందటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందుతుంది. తెలంగాణ రైతులు తమకు అవసరమైన ఎరువులను ఆంధ్ర ప్రాంతానికి వెళ్లి తెచ్చుకొని దుస్థితి ఏర్పడుతుంది .తక్షణమే తెలంగాణ ప్రభుత్వం స్పందించి రైతాంగ నాదుకోవాలని తెలంగాణకు అవసరమైనటువంటి ఎరువులు సాధించటానికి కేంద్రంపై ఉద్యమించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. రైతాంగం ఎరువులు సాధించుకోవడం కోసం సమస్యల పరిష్కారం కోసం మండల ,డివిజన్,గ్రామ సొసైటీల ముందు వివిధ నిరసన కార్యక్రమాలు చేయాలని రైతాంగానికి పిలుపునిస్తున్నాం .23/7 2025న ఎరువుల కోసం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగే నిరసన కార్యక్రమాల్లో రైతాంగం పాల్గొనాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం కమిటీ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు,కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు కోరినారు.

# జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా మార్చిన దాత ఉమారాణి రఫీ

### విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నామవరం నందు ఉమారాణి రఫీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, 150 మంది ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గండేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ మెరుగ్గా ఉండేందుకు ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషిని వివరించారు.అలాగే, స్కూల్ బ్యాగులు అందజేసిన దాతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పేద విద్యార్థుల అవసరాలైన షూ మరియు మినరల్ వాటర్ సౌకర్యం కల్పించాల్సిందిగా దాత రఫీని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి సలాది రామారావు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న సేవలు మరియు దాతలు అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ చదువు సాధించాలని సూచించారు. రఫీ లాంటి దాతృత్వాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రతి సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధిస్తూ జిల్లా స్థాయిలో పాఠశాలకు అగ్ర స్థానాన్ని సాధింపజేస్తుండటంపై ఆయన అభినందనలు తెలిపారు. ఈ స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.దాత శ్రీ రఫీ మాట్లాడుతూ, నామవరం పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ఏ మాత్రం తీసిపోరని, వారిలో ఉన్న క్రమశిక్షణ, టై, బెల్ట్, ఐడీ కార్డు వంటివి చూచి తాము ఆనందించామని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు చేసిన వినతిని స్వీకరిస్తూ, త్వరలోనే విద్యార్థులకు షూ మరియు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, దసరా సెలవుల్లో పాఠశాల గదులన్నింటికీ రంగులు వేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు మరియు లడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంగమ్మ, ఉపాధ్యాయ బృందం అనిత, ఉమా మహేశ్వర్ రావు, సురేష్, నాగమణి, హసీనా, కవిత, బాబా, శ్రీనివాస్, లక్ష్మి, రాణి, వీరభద్ర రావు మరియు తల్లిదండ్రులు రఫీ దాతృత్వాన్ని కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 18-07-2025
3

# వ్యవసాయ భూములకు రహదారి కష్టాలు...

### జాన్కంపేట్ గ్రామస్తుల ఆవేదన...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం,జాన్కంపేట్ గ్రామస్తులు తమ వ్యవసాయ క్షేత్రాలకు రహదారి సమస్యతో సతమతమవుతున్నారు. ఈసమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం గ్రామస్తులు ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రికి వినతిపత్రం సమర్పించారు. గ్రామ పరిధిలోని తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సర్వే నంబర్ 156లో ఉన్న ఒక వ్యవసాయ భూమి యజమాని దారి ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని గ్రామస్తులు తహసీల్దార్‌కు వివరించారు. ఇటీవలే సదరు భూయజమాని తన భూమిలో ప్రహరీ గోడ నిర్మించారని, దీంతో తమ పంట పొలాల్లోకి వెళ్లేందుకు దారి పూర్తిగా మూసుకు పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆ భూయజమానికి తమ సమస్యను విన్నవించినా,ఆయన స్పందించడం లేదని గ్రామస్తులు తెలిపారు. గతంలో ఇదే సర్వే నంబర్ గుండా ఎడ్ల బండ్ల దారి ఉండేదని, తమ వ్యవసాయ పనులన్నీ ఈ దారి గుండానే సాగేవని గ్రామస్తులు గుర్తు చేశారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో తగు విచారణ చేపట్టి, తమకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు తహసీల్దార్‌ను కోరారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే, తమ వ్యవసాయ పనులు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడతామని రైతులు వాపోతున్నారు.

# గుంతల రోడ్డు ఆదమరిస్తే అనంత లోకాలకే

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ మండల వేణుకిషన్ నగర్ తాండ గ్రామపంచాయతీ పరిధి గాలిబ్ నగర్ నుండి కల్లెడి గ్రామానికి వెళ్లె రోడ్డు గుంతలమయ మైంది. కల్లెడి నుండి ఆలూర్, గగ్గుపల్లి, ఆర్మూర్ వెల్లటానికి షాట్ కట్ రోడ్డు. అలాగే దేగాం,మచ్చర్ల మెడిదపల్లి,వెళ్ళటానికి అనువైన రోడ్డు. గాలిబ్ నగర్ నుండి నిత్యం వందల సంఖ్యలో ద్విచక్రవా హాలు, ఫోర్ విల్ వెహికిల్స్, నడుస్తుంటాయి. రోడ్డు పై 3 ఇంచులనుండి 5 ఇంచులవరకు గుంతలు ఏర్పాడి ద్విచక్రవాహనదారులు ప్రమాధాలకు గురౌతున్నారు. కల్లడి చెరువుకట్టరోడ్డుపై ట్రాక్టర్ వీల్స్ వెళ్లడంతో ఇరుప్రక్కల కొద్దిపాటి వర్షానికి గుంతలు ఏర్పాడి కోతకు గుర్తైంది. క్షణకాలం అదమారిస్తే అటు చెరువులోకి, ఇటుప్రక్కచెరువుకట్టక్రిందిభాగంలో వరిపంటలు వేసినచేలలోకి చేరి ప్రమాదాలు జరుగుతాయని, దానితో అనంతలోకాలకు వెళ్లడం కాయమని, వాహన సోదకులు తెలియజేస్తున్నారు. ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగిన దాకలు ఉన్నాయని, ఇప్పడికైనా ఎలాంటి ప్రమాదాలు జరుగకముందే దంబంధిత అదికారులు స్పందించి రోడ్డుపై గుంతలు పూడ్చాలని వాహనసోదకులు, కల్లెడి గ్రామస్తులు కోరుచున్నారు.

# అంతర్గత రోడ్లకు నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

### కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని పలు గ్రామాలకు ఎస్సీ సబ్ ప్లాన్ కింద నిధులు మంజూరు చేయడం జరిగింది. రావినుతుల గ్రామానికి కోటి 62 లక్షలు, చిరునోముల గ్రామానికి కోటి 72 లక్షలు, తూటిగుంట్ల గ్రామానికి 66 లక్షలు అంతర్గత రోడ్లకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల్లో భాగంగా నిధులు మంజూరు చేయడం జరిగినది. నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, మధిర ఆత్మ కమిటీ డైరెక్టర్ కర్నాటి రామ కోటేశ్వరరావు,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టి కొండ రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మైనేని నారాయణ, పిల్లల మర్రి నాగేశ్వరరావు, వట్టికొండ రామకృష్ణ. గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎస్కే జానీ పాషా, మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్ కే బడే, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బద్రు నాయక్ ఎస్కే జానీ ,కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని



పమ్మీ నుంచి కమలాపురం వెళ్లే దారిలో పమ్మి ముత్యాలమ్మ గుడి దగ్గర జరిగిన ప్రమాదం లో చింతకాని మండల పరిధిలోని తిమ్మినేనిపాలెంకు కొమ్ము బాలస్వామి (55) మృతి.

# 23న విద్యాసంస్థల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్‌లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్రా సహాయ కార్యదర్శి బీ. రఘురాం మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన ప్రధాన సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వాటిని పరిష్కరించడంలో విఫలమైందని వామపక్ష విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆరోపించారు. ఈ విషయంపై ప్రతిఘటనగా ఈనెల 23న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు. ప్రధానంగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అంశాలలోప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్, ఎంఇఓ పోస్టులు భర్తీ చేయాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలని, పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, గురుకులాలలో ఆశాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలని, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలను, ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలని, విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని, ఎన్ ఇ పి 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడతామని, జూలై 23న విద్యాసంస్థల బంద్‌ను అన్ని జిల్లాల్లో విజయవంతం చేయాలని విద్యార్థులను, యువతను, ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి జన్నరపు రాజేశ్వర్, ఏఐపీఎస్యు జిల్లా కార్యదర్శి బొడ. అనిల్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి కర్క గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జాతీయ కన్వీనర్ మైత్రి. రాజ శేఖర్, జిల్లా అద్యక్షులు నాగరాజు, నాయకులు ప్రిన్స్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ బన్సల్‌ని కలిసిన మాజీ ఎంపీ బీ.బీ పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , తెలంగాణ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సల్ ని గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసిన జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బిబి పాటిల్ ఆయనతోపాటు బిజెపి బాన్సువాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే . ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# రేషన్ షాపులు, మీ-సేవా కేంద్రాలను తనిఖీ చేయండి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



జిల్లాలోని అన్ని రేషన్ షాపులు, మీ - సేవా కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ గురువారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా వివిధ అంశాలపై తహసిల్దార్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో లోటుపాట్లకు తావులేకుండా ఉండేందుకు గాను క్షేత్రస్థాయిలో చౌక ధరల దుకాణాలను సందర్శించి, వాటి పనితీరును పరిశీలించాలని సూచించారు. అన్ని రేషన్ షాపులలో పక్కాగా నిబంధనలు అమలయ్యేలా, సక్రమంగా నిర్వహణ జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మీ-సేవా కేంద్రాలలో దరఖాస్తుదారుల నుంచి నిర్ణీత రుసుము మాత్రమే వసూలు చేయాల్సి ఉంటుందని, అధిక డబ్బులు వసూలు చేసే కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుల నుంచి ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ ఎక్కడ కూడా ఫిర్యాదులు రాకూడదని అన్నారు. కాగా, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తూ, పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తులను పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 14వ తేదీ లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల పురోగతిని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీఓలు ప్రతిరోజూ పర్యవేక్షిస్తారని, తాను కూడా క్రమం తప్పకుండా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. భూభారతి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినందున, దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు, కొత్త సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలన జరపాలన్నారు. అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు కాకుండా పక్కాగా వెరిఫికేషన్ చేయాలని సూచించారు. రేషన్ కార్డుల జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే, వారి కార్డులను రద్దు చేయాలని అన్నారు. అయితే అర్హులైన ఏ ఒక్కరి కార్డు కూడా రద్దు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తహసిల్దార్లు స్వయంగా పరిశీలన జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేసుకుంటున్న లబ్దిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా జరిగేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడ కూడా ఇందిరమ్మ ఇళ్ళకు సేకరించే ఇసుకకు డబ్బులు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ ఇళ్ళ పేరిట ఇసుక పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులపై ఇసుక చార్జీల రూపంలో అదనపు భారం పడకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ళను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారికి కేటాయించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, హౌసింగ్ శాఖ అధికారి నివర్తి, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డివైఎస్ఓ ఎఫ్ఏసి బాధ్యతలు స్వీకరించిన పవన్ కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





నిజామాబాద్ జిల్లా యువజన క్రీడల అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన బక్కురి పవన్ కుమార్ ను నిజామాబాద్ అర్బన్ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల పవన్ కుమార్ తన బాధ్యతల స్వీకరించిన సందర్భంగా ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ అజ్మత్ ఖాన్, మీసాల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇదివరకు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ కార్యదర్శిగా వ్యవహరించిన పవన్ కుమార్ అనతి కాలంలోనే జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అధికార యంత్రాంగం సూచనల మేరకు జిల్లా క్రీడారంగాభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు టీ. విధ్యసాగర్ రెడ్డి, బి. గోపిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితతో ఎడపల్లి బిఆర్ఎస్ నేతల భేటీ...

### స్థానిక ఎన్నికలపై ప్రణాళిక...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ముందస్తు ప్రణాళిక, వ్యూహరచనపై చర్చించేందుకు ఎడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం ఎమ్మెల్సీ కవితను కలిశారు. ఆమె నివాసంలో జరిగిన ఈ కీలక భేటీలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎడపల్లి మండల మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్‌లతో పాటు పలువురు బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్సీ కవితతో సమావేశ మయ్యారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి, కార్యకర్తలను సమాయత్తం చేయడానికి కసరత్తు ప్రారంభించినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ ఆకుల సురేష్, నాయకులు ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ భవన్ స్కూల్‌లో సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలో ఉన్న శంకర్ భవన్ స్కూల్ లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో శంకర్ భవన్ ప్రభుత్వ హైస్కూల్ లో విద్యార్థుల నుండి క్షేత్ర స్థాయిలో వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్కూల్ లో 200 వందలకు పైగా ఉన్న గర్ల్ కి ఒక్కే ఒక్క బాత్ రూమ్ ఉందని, మధ్యన భోజనం తర్వాత విద్యార్థులు బయటకు వెళ్లి నీరు తాగుతున్నారని, మినరల్ వాటర్ సౌకర్యం లేదని, చాలా క్లాస్ రూమ్స్ లలో వర్షాలు కురిసినపడు ఊరూస్తున్నాయని క్లాస్ రూమ్స్ మరమత్తులు చేయించాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్స్ బాత్ రూమ్స్ లేవని అన్నారు. స్కూల్ లో నెల కొన్న సమస్యలను వెంటనే విద్యాశాఖ అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నగర నాయకులు నిఖిల్, దుర్గాప్రసాద్, సాయి, రాజు, వంశీ తదితదిరులు పాల్గొన్నారు.

# ఆదివారం గాంధీ గంజి బోనాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ గాంధీ గంజ్ రిటైల్ కూరగాయల వర్తకుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మార్కెట్ కమిటీ గ్రేడ్ 2 కార్యదర్శి మధుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన ఆదివారం రోజున గాంధీ గంజ్ రిటైల్ కూరగాయల వర్తకుల సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహిస్తున్నందున గంజు బందును ప్రకటించాలని కోరడంతో పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ ను ఆహ్వానించడం జరిగింది అన్నారు. కావున ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కండ్లకోయ ప్రసాద్, కోశాధికారి సాయిలు, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
18-07-2025
4

# సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల పండుగ

## నవదుర్గ మాత దేవి ఆలయంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, సీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణలో సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల పండుగ అని, నవ దుర్గ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండగ ఘనంగా నిర్వహించడం గొప్ప విషయం అని జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణా రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, సిపీ సాయి చైతన్య అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని పాత కలెక్టరేట్ లో ఆనవాయితీగా నిర్వహించే బోనాల ఉత్సవాలను నవదుర్గ దేవీ ఆలయ కమిటీ చైర్మన్, టిజీఓ అద్యక్షుడు అలుక కిషన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి బోనాలు తీసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, రాష్ట్ర టిజీఓ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారయణ హాజరై బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే నవ దుర్గ దేవి ఎంతో మహిమగల అమ్మవారు అన్నారు. కోరిన కోరికలు తీరుస్తూ, పాత కలెక్టరేట్ లో ఈ ఆలయం ఉండటంతో పండగ వాతావరణం ఉండేదని అన్నారు ప్రభుత్వ ఉద్యోగులకు ధైర్యాన్ని అందిస్తూ ఒకప్పుడు చిన్నగా ఉండే అమ్మవారి ఆలయం ఆలయ కమిటీ నిర్వాహకుల కృషితో ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయ విషయమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు జిల్లా కలెక్టరేట్ ఈ ప్రాంతంలో ఉండేదని, తాను బదిలీపై వచ్చిన తర్వాత అధికారుల ద్వారా తెలిసిందని ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో దైవ సన్నిధిలో కలెక్టర్ కార్యాలయం అప్పుడు ఉండడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అప్పట్లో కలెక్టరేట్ ఇక్కడ ఉన్న సమయంలో ఆలయ అబివృద్ధికి పనిచేసిన కలెక్టర్లకు, ఇతర అధికారులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ.. ఉద్యోగులు అందరూ ఒక్కటిగా ఒకే కుటుంబంలా బోనాల పండగ జరూపుకోవడం సంతోషం అనిపించిందని, గత ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నటువంటి బోనాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో టిజీఓ అద్యక్షులు, ఆలయ కమిటీ చైర్మన్ అలుక కిషన్, ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్, కోశాధికారి ఉమా కిరణ్, ఉపాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, సలహాదారులు ఆకుల ప్రసాద్, సభ్యులు నెతుకుంట దాస్, జయింట్ సెక్రటరీ గంధం వెంకటేశ్వర్లు, మహిళ ఉద్యోగులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థులకు పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కోర్సుల్లో ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు ఇవ్వాలి

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఫీజు రీయింబర్స్మెంట్ పథకంలో బీసీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ ఆరోపించారు. పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ఎస్సీ ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఎటువంటి షరతులు లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి బీసీ విద్యార్థులకు షరతులు విధించడం అన్యాయం అని అన్నారు. పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కాలేజీల్లో బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం మోచేతికి బెల్లం పెట్టిన చందనంలా ఉందని అన్నారు. బీసీ విద్యార్థులకు పదివేల ర్యాంకు లోపలే వస్తే ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. పోని ఆ ఫీజు రీయింబర్స్మెంటు కూడ పూర్తిగా ఇవ్వక కేవలం ముప్పై ఐదు వేల రూపాయలు ఇవ్వడం సరికాదన్నారు. గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి డబ్బులు విడుదల చెయ్యకపోవడంతో బీసీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కార్యదర్శి పోల్కం గంగాకిషన్ అన్నారు. ఈ సంవత్సరం నుంచె విద్యా ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చెయ్యాలని నగర అధ్యక్షుడు దర్శనం దేవేందర్ అన్నారు. బీసీ సమస్యలను పరిష్కరించకపోతే బీసీ యువత ఆధ్వర్యంలో త్వరలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని రాష్ట్ర యువజన కార్యదర్శి కొయ్యాడ శంకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్ తో పాటు, పోల్కం గంగాకిషన్, కరిపే రవిందర్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, బగ్గలి అజయ్, చంద్రకాంత్, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్య సమాజ అభివృద్ధికి మూలస్తంభం

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విద్య సమాజ అభివృద్ధికి మూలస్తంభం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గొర్తీ ఈశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో కోటగల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికీ నగదు పురస్కారాలు అందిస్తున్న గోర్తి ఈశ్వర ట్రస్ట్ ఫౌండర్ తిరుపతి రెడ్డికి అభినందనలు తెలిపారు. విద్యాతోనే సమాజంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని, విద్య సమాజ అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు సేల్ ఫోన్లకు బంధీలు కాకుండా పుస్తకాలతో స్నేహం చేయాలనీ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి పదోవతరగతి ఒక పునాది అని దానిని విద్యార్థులు బలంగా నిర్మించుకుంటేనే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యేగా తను గెలిసినప్పటి నాటి నుంచి ముఖ్యంగా విద్య, వైద్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టానని నాణ్యమైన విద్య, వైద్యం నగర ప్రజలందరికి అందించడమే తన లక్ష్యం అన్నారు. నగరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినులు వైష్ణవికి 15 వేలు, ఆరాధ్యకి 10 వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో దినేష్, ఎంఈఓ సాయి రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల జిపిఎఫ్ డబ్బులు వారి ఖాతాలలో జమ చేసే తేదీ వరకు వాటికి వడ్డీ చెల్లించాలి

## ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

## తపస్ సభ్యత్వ అభియాన్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు బద్రినాథ్


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిజామాబాదు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మోపాల్ మండలంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ సభ్యత్వాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు బద్రినాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు వారి జిపిఎఫ్ ఖాతాల నుంచి పాక్షిక ఉపసంహరణలు, అంతిమ చెల్లింపులు చేసే సమయంలో వారికి మంజూరు చేసిన తేదీ వరకే వడ్డీ చెల్లింపులు జరుగుతున్నాయని, వాస్తవంగా రెండు సంవత్సరములు దాటిన చెల్లింపులు జరగట్లేదని, ఈ రెండు సంవత్సరాల కాలానికి ఉపాధ్యాయులకు జిపిఎఫ్ డబ్బుల పై వచ్చే వడ్డీని కోల్పోతున్నారన్నారు. కావున ఉపాధ్యాయుల ఖాతాలలో వారి పాక్షిక ఉపసంహరణలు, అంతిమ చెల్లింపులు జమ చేసే వరకు వాటికి వడ్డీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ఉపాధ్యాయ ఉద్యోగులను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్నదని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, వెంటనే నగదు రహిత హెల్త్ కార్డులు జారీ చేయాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డి ఎ లను విడుదల చేస్తూ పిఆర్సి రిపోర్టును త్వరితగతిన తెప్పించుకొని పి ఆర్ సి ని వెంటనే అమలు చేస్తూ ఏరియర్స్ తో సహా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. శాసనసభలో హామీ ఇచ్చిన మేరకు పదివేల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, ప్రభుత్వం చేపడుతున్న జిహెచ్ఎం ప్రమోషన్లతో పాటు ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా కూడా ఈ ప్రమోషన్లలోనే పదోన్నతి కల్పించాలని తపస్ డిమాండ్ చేసింది. ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే 010 పద్దు కింద జీతాలు ప్రతినెల మొదటి తేదీన జమ చేయాలని, కేజీబీవీ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు బద్రినాథ్, మోపాల్ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, బాద్యులు గణేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసుల తనిఖీలు రోడ్డు భద్రతపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలం రాంపూర్ గడ్డ మెయిన్ రోడ్డులో గురువారం రోజు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. పోలీసులు మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. "మేము మీ ప్రాణ రక్షణ కోసమే రోడ్లపై ఉన్నాము" అని చెబుతూ, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. యాక్సిడెంట్లు జరగకుండా, నేరాలు, దొంగతనాలు, స్నాచింగ్లు వంటివి అరికట్టడానికి, ప్రజల అమూల్యమైన ప్రాణాలను కాపాడడానికి, కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండటానికి తాము ప్రతిరోజూ రోడ్లపై వాహన తనిఖీలు చేస్తున్నామని తెలిపారు.తాగి విచ్చలవిడిగా డ్రైవింగ్ చేయవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వాహన తనిఖీలను ఎస్.ఐ. ఆంజనేయులు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్స్ రమేష్, చంద్రారెడ్డి, శంకర్, సంజయ్, అశోక్, బంతిలాల్ పాల్గొన్నారు.

# ఆగి ఉన్న స్కూటీని ఢీకొన్నకారు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





ఆగిఉన్న స్కూటీని కారు ఢీకొట్టిన సంఘటన వెలుగు చూసింది.స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాఉన్నాయి. మాక్లూర్ మండలం దాస్ నగర్ వద్ద లక్ష్మిప్రియనగర్ లో నివాసముండే విజయ, వైఫ్ ఆఫ్ లక్ష్మణ్,బినోల గ్రామంలోని హాస్పిటల్లో స్టాప్ నర్సుగా పని చేస్తున్నారు. అయితే స్వంతపనిమీద కల్లడి గ్రామానికి వెల్లి తిరిగి నిజామాబాద్ వైపు లక్ష్మి ప్రియనగర్ కి తిరిగివస్తుండగా, దాస్నగర్ రాగానే ఫోన్ రావడంతో తన స్కూటీని రోడ్డుప్రక్కన ఆపి,ఫోన్ లో సంబాసిస్తుండగా ఎపిటి.బిసి. 7758 నంబరుగల కారు వెనుకనుండి స్కూటీని ఢీకొట్టింది దీనితో స్కూటీ మీద ఉన్న విజయకు బలమైన గాయాలై కాలునుండి రక్తశ్రావమయ్యింది. స్థానికులు గమనించి మాక్లూర్ పోలీసులకు సమాచారం అందించారు. హెడకానిస్టేబుల్ అజ్మిత్ అక్కడికి చేరుకొని ఆమే భర్తకు సమాచారమందించి, చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తాలించారు.

# గాంధారి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

## ఆర్ డి ఓ ఎల్లారెడ్డి పార్థ సింహారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం నాడు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్లారెడ్డి పార్థ సింహారెడ్డి ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుని ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, బీసా గణేష్, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే నిజాంబాద్ జిల్లా కేంద్రంలో వికలాంగుల మహా గర్జన సభ..

## హాజరుకానున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నిజామాబాద్ , కామారెడ్డి జిల్లా వికలాంగ సోదరీ సోదరీమణులకు తెలియజేయునది ఏమనగా కాంగ్రెస్పార్టీఎన్నికలముందువికలాంగుల పెన్షన్ రూ: 6000/- లకు మరియు తీవ్ర అంగవైకం గల వారికి పెన్షన్ రూ:15000/- లకు పెంచుతామని మరియు ఆర్టీసీలో ఉచిత ప్రయాణము కల్పిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారము పెన్షన్స్ పెంచుట కొరకై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మహాగర్జన సభ శుక్రవారం నాడు ఉదయము 12గంటలకు నిజామాబాదులోని టౌన్ కంటేశ్వర్ బైపాస్ రోడ్డు దగ్గర ఉన్న లక్ష్మికళ్యాణమండపములో సమావేశము నిర్వహించడం జరుగుతుంది. ఈసమావేశమునకు జిల్లాల నలువైపుల నుండి పెన్షన్ దారులు వేల సంఖ్యలో పాల్గొనాలని అన్ని కుల సంఘాలకు,వికలాంగ సంఘాలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి జిల్లా , అన్ని వికలాంగుల సంఘములు ఏకమై అన్ని సంఘాముల సభ్యులు ఇతరులు దివ్యాంగులు ఈ సభకు వేల సంఖ్యలో పాల్గొని మహాగర్జన సభను విజయవంతం చేయాలని జిల్లా దివ్యాంగుల ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, గౌరవ అధ్యక్షులు, రాజన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .

# బాన్సువాడ ఏరియా ఆసుపత్రి అడ్వైజరీ కమిటీ సమావేశం

## పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడలోని ఏరియా ఆసుపత్రి, మాత శిశు సంక్షేమ కేంద్రాల పనితీరు, మౌలిక సదుపాయాలపై గురువారం అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటీ అధ్యక్షుడు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆసుపత్రి సూపరింటెంట్ డా. విజయలక్ష్మి, కమిటీ సభ్యులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ "1997లో నిర్మించిన ఈ ఆసుపత్రి సేవల పరంగా రాష్ట్రంలోనే గుర్తింపు పొందింది. మాత శిశు సంక్షేమ ఆసుపత్రికి అవార్డులు లభించాయి. వైద్యులు, సిబ్బంది అద్భుతమైన సేవలు అందిస్తున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడం మా బాధ్యత అయినా, రోగుల బాధలను తీర్చేది వైద్యులే. సూపరిండెంట్ డాక్టర్ విజయలక్ష్మి సుదీర్ఘ అనుభవంతో ఆసుపత్రి నిర్వహణను సమర్థవంతంగా కొనసాగిస్తున్నారు" అని అన్నారు. అంబులెన్స్ కొరతను అడ్వైజరీ సభ్యులు ప్రస్తావించగా 'గత ప్రభుత్వ హయాంలో నా వ్యక్తిగత ఖర్చులతో రూ.22 లక్షల అంబులెన్స్ ఏర్పాటు చేశాను. ప్రస్తుత అవసరాల దృష్ట్యా ఇంకొక అంబులెన్స్ కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నాం" అని తెలిపారు. అంతేగాక, ఆసుపత్రికి ఔట్పోస్ట్ పోలీస్స్టేషన్ అవసరమంటూ వచ్చిన ప్రతిపాదనపై జిల్లా ఎస్పీతో చర్చించి సానుకూల స్పందన పొందినట్లు తెలిపారు. ఈ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు ప్రతి వారం



మూడుసార్లు అందుబాటులో ఉండగా గత ఆరు నెలల్లో 348 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు జరిగినట్లు వెల్లడించారు. "ఈ ఆసుపత్రి పేద ప్రజల దేవాలయం లాంటిది. డాక్టర్లు దేవుళ్ళు. ప్రాణాలు కాపాడేది వారు మాత్రమే" అని అన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, అడ్వైజరీ సభ్యులు, నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 18-07-2025


# బావితరాల భవిష్యత్ కు కాలుష్యరహిత సమాజాన్ని నిర్మిద్దాం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

బావితరాల భవిష్యత్ కు కాలుష్యరహిత సమాజాన్ని నిర్మిద్దామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. సారంగాపూర్ అర్బన్ పార్కులో అటవీశాఖ అధికారులు నిర్వహించిన 76వ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని అన్నారు. మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకం అని అటువంటి పర్యావరణం మొత్తం నేడు కాలుష్యం అవుతుందని అన్నారు. హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందని ఔషాద గుణం ఉన్న చెట్లు అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళం అని కానీ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళసిన పరిస్థితి ఉందని అన్నారు. కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు పెరుగుతున్న జనాభా, తరుగుతున్నా ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం అని, దీని ప్రభావం పర్యావరణం పై పడుతుందని 2018 సంవత్సరం ఆగస్టు 15 నుంచి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే, ఔషాద మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా అమ్మ పేరు మీద మొక్క నాటలని పిలుపునివ్వడం జరిగిందని, పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలన్నా కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్నా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనేది చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగాలుగుతామని బావి తరాలకు కాలుష్యం రహిత సమాజాన్ని అందించగలుగుతాం అన్నారు. ఈ 76వ వన మహోత్సవం సందర్భంగా



అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షనను ఒక ఉద్యమంల చేపట్టి పర్యావరణాన్ని కాపాడలని పిలుపునిచ్చారు. ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లు వృక్షో రక్ష తి రక్షిత : అంటే వృక్షన్ని మనము కాపాడితే వృక్షాలు మన ల్ని కాపాడుతాయని తెలియజేసారు. అనంతరం పాంశాల విద్యార్థులు, అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎఫ్ సుధాకర్, సంజయ్ ఎఫ్ఆర్ఓ, రవిమోహన్, రాధికా, గ్రీన్ జనార్దన్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పుట్ట వీరేందర్, ఆనంద్, అటవీశాఖ సిబ్బంది తదితరులున్నారు.



# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో నిబద్ధతతో పని చేయాలి

## జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి:

మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్,ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఇతర జిల్లా అధికారులతో కలిసి శాఖల వారీగా అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షించారు.ముందుగా విద్యా వైద్యం, వ్యవసాయం, ఉద్యానవనం, సంక్షేమం, పరిశ్రమలు, వివిధ శాఖల ప్రగతి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యతని ఇస్తుందన్నారు.మెదక్ జిల్లాలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శద్ధతో విద్యా, వైద్యంతో పాటు సంక్షేమం ప్రగతి పథంలో ముందుకు పోతున్నాయి అన్నారు, ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మెదక్ జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు సమిష్టి కృషి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో అందరూ భాగావ్వాములు కావాలి

## జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి.

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి:

మెదక్ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన అటవీ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆద్వర్యం లో మెగా వన మహోత్సవం కార్యక్రమం లో కార్యక్రమం లో , మొక్కలు నాటిన మంత్రి వివేక్ వెంకటస్వామి పచ్చదనాన్ని పెంపొందిస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర పర్యావరణం అందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.మెదక్ జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయంలో అటవీ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంత్రివర్యులు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ దీవి శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, డీఎఫ్ఓ జోజి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు కలిసి మంత్రివర్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 37 లక్షల మొక్కలు నాటాల్సిన లక్ష్యానికి అనుగుణంగా ముందుకు పోతున్నామన్నారు. మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత గురించి ఎవరికి వారు గుర్తిస్తూ, విధిగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల వల్ల పర్యావరణ సమతుల్యం కాపాడడంతో పాటు పచ్చదనం పెరిగి సకాలంలో వర్షాలు కురుస్తాయని, జీవ కోటికి స్వచ్ఛమైన ప్రాణ వాయువు లభిస్తుందని గుర్తు చేశారు. ఇది మనకే కాకుండా మన భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మొక్కల పెంపకానికి ప్రాధాన్యతను ఇస్తూ పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగానే కాకుండా, మన అవసరాల రీత్యా



కూడా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో పోచారం శ్రీనివాస్ రెడ్డి సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ శివారులో గల ఎస్ఎంబి ఫంక్షన్ హాల్లో బాన్సువాడ మున్సిపాలిటీ బాన్సువాడ రూరల్ మండలం బీర్కుర్నసరుల్లబాద్,మండలాల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంపై సంబంధిత అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు ,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. ఈకార్యక్రమంలో బీర్కూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల ,బాన్సువాడ మున్సిపాలిటీ బాన్సువాడ రూరల్ మండలం బిర్కూర్ నసరుల్లాబాద్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# రామేశ్వరపల్లిలో రామాలయ నిర్మాణానికి విరాళం అందచేత

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



బిక్కనూరు మండలం రామేశ్వర పల్లి లో రామాలయ నిర్మాణానికి గురువారం భక్తులు విరాళాలు అందజేశారు. బిక్కనూర్ చెందిన వెంకట సుబ్బారావు, వీర గోపాల్, పబ్బ కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు రూ. 33 వేలు విరాళంగా అందజేశారు. వారిని ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తక్కలనర్సారెడ్డి, చంద్రశేఖర్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టు ముఖ్యనేతలు

(మొదటి పేజీ తరువాయి)..

సంజీవ్‌ను పెండ్లి చేసుకున్నారు. 2016లో డివిజన్ కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది, చైతన్య నాట్యమంచ్ సాంస్కృతిక ఉపసమితి సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టారు. 2018లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొందారు. పార్వతిపైనా రూ. 20 లక్షల రివార్డు ఉంది.

# నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మెదక్ పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి:



బిజెపి నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామ చందర్ రావు మెదక్ పర్యటన కార్యక్రమం ఉంది కావున వారితో పాటు మెదక్ పార్ల మెంట్ సభ్యులు మాధవనేని రఘు నందన్ రావు మరియు ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి ఎమ్మెల్సీ మల్కా కొము రయ్య రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విచ్చేయ నున్నారు కావున రేపు ఉదయం ఎనిమిది గంటల నుండి నర్సా పూర్ పట్టణ కేంద్రంలో ప్రారంభం అవుతుంది కావున వారి యొక్క ప్రోగ్రాం కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా..

## ఎంపీ న్యాయవాది రఘునందన్ రావు కు ఘన సన్మానం.



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి:

అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం నాడు సీనియర్ జర్నలిస్టు లయన్ డాక్టర్ సీఆర్.జానకిరాం అధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ గడ్డం ప్రశాంత్ కుమారు పటేల్ భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి వడ్ల వెంకటేష్ చారి,కమ్మరి శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



టైమ్స్ ఆఫ్ వార్త –భిక్కనూర్

ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కామారెడ్డి జిల్లా ఇంటర్ విద్యాశాఖ ప్రత్యేక అధికారి ఓడ్డన్న సూచించారు. గురువారం భిక్కనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన సందర్శించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమయ్యారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి షేక్ సలాం, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, రాధా బాయ్ అధ్యాపకులు ఉన్నారు

# ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం..



## ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

ఉపాధ్యాయ సమస్యల పైన నిరంతర పోరాటం చేస్తున్నట్లు ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి అన్నారు. గురువారం బిక్కనూర్ లోని కస్తూర్బా పాఠశాలలో పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ.కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి దామోదర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గిరి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి



- బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది
- జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి
- బ్యాంకు లింకేజీ 391 మహిళా సంఘాలకు 35 కోట్ల 13 లక్షలు
- వడ్డీ లేని రుణాలు 4 కోట్ల 37 లక్షలు
- ప్రమాద బీమా 04 మెంబర్స్ 40 లక్షలు
- లోన్ బీమా 24 లక్షల 60 వేలు
- జిల్లా వ్యాప్తంగా నూతన రేషన్ కార్డులు 9,964 జారీ, 34,730 మహిళా సంఘ సభ్యులకు చెక్కులు, రేషన్ కార్డ్స్ పంపిణీ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:

మెదక్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఇందిర మహిళ శక్తి సంబరాలలో కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.. ముందుగా ఇందిరా మహిళా శక్తి సంబరాలను మంత్రివర్యులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. మంత్రివర్యులు మాట్లాడుతూ..మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఉచిత మహిళ బస్సు, గ్యాస్. సబ్సిడీ. తదితర సంక్షేమ కార్యక్రమాలు ఉన్నాయన్నారు. మహిళలకు మహిళ క్యాంటీన్లో ఎలక్ట్రిక్ బస్సులు పెట్రోల్ పంపులు ఇస్తున్నామన్నారు.మహిళలు పట్టుదలతో పని చేస్తారు అనుకున్నది సాధిస్తారు బ్యాంకులు అందుకే ముందుకు రావడం జరిగిందని వివరించారు.వడ్డీ లేని రుణాలు మహిళలకే వెళ్లినప్పుడు కుటుంబం బాగుపడుతుంది తదనంతరం రాష్ట్రం బాగుపడుతుంది దేశం బాగుపడుతుందని చెప్పారు.6 గ్యారంటీలు సరిగా అమలు చేస్తున్నారా లేదా అనేది రివ్యూ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు మేలు చేయాలనే గరీబి



హటావో స్కీం తీసుకొచ్చిందన్నారు.కేంద్రం నుంచి మాట్లాడి తెలంగాణకు నిధులు తీసుకురావాలని మెదక్ ఎంపీ ని కోరారు....మన రాష్ట్రం నుంచి టాక్స్ కేంద్రాన్ని కడుతున్నాం..ముఖ్యమంత్రి మాట ప్రకారం ఇందిర మా ఇల్లు ఇవ్వడం జరిగిందన్నారు.10 సంవత్సరాలు గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెదక్ జిల్లా వ్యాప్తంగా 9 వేల ఇవ్వడం జరిగింది..60 వేల కోట్ల అప్పులు ఉన్న రాష్ట్రాన్ని బి అర్ ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్లకు తీసుకెళ్లిందనీ ఖజానా మొత్తం ఖాళీ చేసిందని వివరించారు.కార్మిక, ఉపాధి, గనుల శాఖమంత్రి వివేక్ వెంకటస్వామి ఖజానా ఖాళీ.అయినా .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఖజానా చూస్తే అప్పులే ఉన్నాయన్నారు..ఖజానా ఖాళీ ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నించిన ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..మహిళలు కోటీశ్వరులు కావాలని బ్యాంకు లింకేజ్ కల్పించడం జరిగిందన్నారు మహిళా సంక్షేమానికి గత సంవత్సర కాలంలో .జిల్లా వ్యాప్తంగా 100 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది..డ్డీ లేని రుణాలు మెదక్ నియోజకవర్గంలో4కోట్లు పై బడి రిలీజ్ చేయడం జరుగుతుందని,ప్రమాద బీమా నలుగురికి ఇవ్వబోతున్నాం అని చెప్పారు.మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు.కొత్త రేషన్ కార్డులు 4390 మందికి ఇవ్వబోతున్నాం.. అని వివరించారు.రేషన్ కార్డు లో మార్పులు చేర్పులు చేస్తున్నాం... జిల్లా వ్యాప్తంగా 9964. మందికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోయితున్నాం.. అని అన్నారు. అలాగే రెండు లక్షల 16 వేల మంది రేషన్ బియ్యం ఇచ్చామన్నారు.మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ మహిళా పురోభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని.బ్యాంక్ లింకేజ్ ద్వారా 35 కోట్లు మెదక్ నియోజకవర్గంలో వడ్డీ లేని రుణాలు నాలుగు కోట్ల ఇవ్వడం జరుగుతుంది అన్నారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.సునీత విలియమ్స మల్హోతు పూర్ణను ఆదర్శంగా తీసుకోవాలని స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంటికి పరిమితం కావద్దన్నారు స్వయం సంఘాల మహిళలు రాజకీయాలకు రావాలని హితవు.పలికారుఅన్నిరంగాలలో మహిళలు మగవారికి దీటుగా ముందుకు వెళుతున్నారు.33 శాతం రిజర్వేషన్ మహిళలు ఉపయోగించుకోవాలని తెలిపారు కేంద్రము రాష్ట్రమిచ్చిన రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి..బెల్ట్ షాపు నుండి గ్రామాలను రక్షించా లన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది..లబ్ధిదారులకు తగ్గట్టుగా కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని ఎంపీ కోరారు. గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని , అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుంది అన్నారు.ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, అడిషనల్ పిడి సరస్వతి,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, హవేలీఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక,స్వయం సహాయక సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌ను కలిసిన బోర్లం మాజీ ఎంపీటీసీ శ్రావణి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భాన్సువాడ నియోజకవర్గంలోని బోర్లం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్దపట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి, గురువారం నాడు కార్మిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామిను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మంత్రి వివేక్‌ను పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించారు. మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర కేబినెట్‌లో చోటు దక్కించుకున్నందుకు మంత్రి ని అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మాల, మాదిగ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని పేర్కొంటూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ...తన శాఖ పరిధిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నా కూడా తనను సంప్రదించవచ్చని, ఎల్లప్పుడూ సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నే విటల్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, మాజీ సదర్స్ దడిగే అహ్మద్, షేక్ మహబూబ్, యువత నాయకులు ఖాదిరెడ్డి, చిన్ను తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతు భవిష్యత్తుకు భరోసా

(మొదటి పేజీ తరువాయి)..

ఎండలు కొట్టినా కొట్టకున్న ఆయిల్ ఫామ్ సాగులో ఏలాంటి ఇబ్బందులు లేవన్నారు. ఒక ఎకరం వరి పొలానికి సరిపడే నీటితో.. 5 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతరుపంటలు వేస్తే ఆదాయం సమకూరుతుందని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగులో ఖమ్మం తర్వాత సిద్దిపేట జిల్లాలోనే అత్యధిక సాగు జరుగుతుందని చెప్పారు. ప్రజా పాలన ప్రభుత్వంలో 12 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసేవిధంగా టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. ఆగష్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతుల వ్యవసాయ క్షేత్రం నుంచి ఫ్యాక్టరీ వరకు దూరాన్ని లెక్కంచి ట్రాన్స్‌పోర్టు కిరాయిని సైతం ప్రభుత్వమే చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఇతర దేశాల నుంచి వచ్చే ఆయిల్ ఉత్పత్తుల మీద సుంకం తగ్గించారని, దాని ప్రభావంతో రూ.2 వేలు ఆదాయం ప్రస్తుతం రైతుకు తగ్గిందని చెప్పారు. ఇదేవిషయంపై దక్షిణ భారత మంత్రులను తీసుకొని ప్రధాని నరేంద్రమోడిని కలుస్తానని, రూ.25 వేలు క్వింటాల్‌కు ఇస్తే.. దేశానికి సరిపడా ఫామ్ ఆయిల్ ఉత్పత్తి చేస్తామని ప్రధానికి చెప్పనున్నట్లు మంత్రి నాగేశ్వర్‌రావు వివరించారు. త్వరలో హుస్నాబాద్ నియోజకవర్గంలో రిఫైన్డ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## బిజెపి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ సునీల్ బన్సల్ ని కలిసిన మాజీ ఎంపీ బీ.బీ పాటిల్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , తెలంగాణ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సల్‌ని గురువారంనాడు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బిబి పాటిల్ ఆయనతోపాటు బిజెపి బాన్సువాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే . ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడికి రోడ్డెక్కడ?

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



భిక్కనూర్ మండల కేంద్రంలోని బైపాస్ వద్ద ఉన్న శ్రీ ఎల్లమ్మ సిద్ధ రామేశ్వర దేవస్థానం వైపు వెళ్లే సర్వీస్ రోడ్‌పై భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆ మార్గం పూర్తిగా దెబ్బతినడంతో వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శ్రావణ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో గుడికి వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరగనుంది. అయితే రోడ్డు గండాలతో వాహనాలు వెళ్లడం, నడక సాగించడం కష్టంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రద్ధతో వస్తున్న భక్తులకు ఇబ్బందులు కలగకుండా... సంబంధిత సర్వీస్ రోడ్డు వెంటనే డాంబరీకరణ చేయాలని గ్రామస్తులు, భక్తులు అధికారుల ను కోరుతున్నారు. భక్తుల సౌకర్యార్థం తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సదాశివనగర్ మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన




టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పర్యటించారు. గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతపై అధికారులను ఆరా తీశారు.సీజనల్ వ్యాధులు వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారులు ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. కమ్మాజీ వాడి శివారులో భూభారతి దరఖాస్తు ఫీల్డ్ వెరిఫికేషన్ ను పరిశీలించారు. వజ్జపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో చర్చించడం జరిగింది. సానిటేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పద్మాజీ వాడి ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కను నాటారు. విద్యార్థులతో ముచ్చటించి ట్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థులను సన్మానించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పంచాయతీ నర్సరీ మొక్కల పంపిణీ తీరును తనిఖీ చేశారు. సదాశివనగర్ గ్రామ పరిధిలో వర్షపు నీటి సంరక్షణ కుంట వద్ద మొక్కలు నాటారు. వర్షపు నీటి సంరక్షణ వలన భూగర్భ జలాలు మరియు జీవ వైవిధ్యం పెరుగుదలకు దోహదపడతాయని తెలపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, రెవెన్యూ డివిజనల్ అధికారి వీణ, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా హౌసింగ్ విజయ పాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ఎంపీడీవో సంతోష్ కుమార్, తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీవో సురేందర్, మండల అధికారులు పాల్గొన్నారు.

# డబ్బు ఇచ్చుకో.. రిజిస్ట్రేషన్ చేసుకో?



(మొదటి పేజీ తరువాయి)..

అనధికారిక వ్యక్తులతో నిర్వహించ బడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అవినీతి నిరోధక శాఖ అధికారులు వెల్లడించారు. రెండున్నర దశాబ్దాల క్రితం డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థ రద్దయినప్పటికీ వారిదే ఈ కార్యాలయంలో హవా, దిశా నిర్దేశం వారిదే అన్నట్లు బిబినగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం మూడు పూలు ఆరు అవినీతి కాయలుగా కొనసాగుతుంది. ఇదిలా ఉండగా భువనగిరి పట్టణ నడిబొడ్డున ఉన్న సర్వేనెంబర్ 913,963 లలో కలిగి ఉన్న వక్ఫ్ బోర్డు భూములపై ఎటువంటి రిజిస్ట్రేషన్లు చేయవద్దని తెలంగాణ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి లేఖ నెంబర్ ఎఫ్/5584/పి ఆర్ ఓ టి/స్ ఎల్ జి/2008-జెడ్ III తేదీ.30/09/2024 ద్వారా ఇంటి నెంబర్ 3/10/119 భారత్ నగర్, భువనగిరి పై బీబీనగర్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో జరిగిన డాక్యుమెంట్ నెంబర్.4663/2013,నెంబర్.1617/2014 సర్వేనెంబర్ 963 లో ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరపరాదని ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ ఇటీవల కాలంలో భువనగిరి ఇంచార్జి సబ్ రిజిస్టర్ గా విధులను నిర్వహించిన దోసపాటి శ్రీవాణి, కి షాడో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహించిన కార్యాలయం ఎల్ డి సి కలిసి ఇంటి నెంబర్ పై తేదీ 12/03/2025,21-04-2025 లలో డాక్యుమెంట్ నెంబర్ 1637/2025 నుండి 2700/2025, డాక్యుమెంట్ నెంబర్ 2720/2025, 2721/2025, 3775/2025( రీ సేల్) మొత్తం ఒకే రోజు 11 డాక్యుమెంట్లను అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసి లక్షలాది రూపాయలను అర్జించి అవినీతి పాల్పడినట్లు అప్పట్లో బిఆర్ఎస్ నాయకులు, ముస్లిం సంఘాలు జిల్లా కలెక్టర్ కు దోసపాటి శ్రీవాణి పై ఫిర్యాదు చేశారు. అంతేగాక కేవలం ఈ డాక్యుమెంట్లపై ఇంటి నెంబర్లు మెన్షన్ చేశారే తప్ప లింకు డాక్యుమెంట్లు ఎక్కడ మెన్షన్ చేయకుండా అప్పటి భువనగిరి ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ చట్టం వుల్లంగించి రిజిస్ట్రేషన్ చేయడం పట్ల ఆమె ధైర్యాన్ని మెచ్చుకొని జిల్లా కలెక్టర్ కు అట్టి డాక్యుమెంట్లు క్యాన్సిల్ చేయమని ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఎందుకు ఐజి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కు ఫిర్యాదు చేయలేదని విషయంపై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆరాతీస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అవినీతికి పాల్పడుతున్న అధికారుల పనితీరుపై ప్రజలు నిర్భయంగా అవినీతి నిరోధక శాఖ అధికారులకు సంప్రదించ వచ్చునని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, అంతేగాక లంచం తీసుకుని పనులు చేసే అధికారుల గుర్తించి టోల్ ఫ్రీ నెంబర్ 1 064 ఫోన్ చేయవచ్చునని, అంతేగాక అవినీతి నిరోధక శాఖ వెబ్ సైట్స్ లో కూడా ఫిర్యాదులు చేయవచ్చునని నల్గొండ జిల్లా అభివృద్ధి నిరోధక శాఖ డి సి పి జగదీష్ చంద్ర తెలిపారు. ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా, చట్టప్రకారం తమ విధులు నిర్వహిస్తూ ప్రజలకు కావాల్సిన సేవలు అందించాలే తప్ప లంచాలు తీసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడితే వారిపై అవినీతి నిరోధక శాఖ గట్టిగా ఉంచి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

TIMES OF VARTHA (18-07-2025)_times of varha main (13-2).qxd 7/18/2025 6:41 AM Page 7



# కేసీఆర్ తెలంగాణ ద్రోహి..

(మొదటి పేజీ తరువాయి)..

నేను స్పందించాలా? అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'కేటీఆర్ బిజినెస్ భాగస్వామి కేదార్ రకరకాల డ్రగ్స్ ఒకేసారి తీసుకొని దుబాయ్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను తెప్పించాం. త్వరలో బయట పెడతాం. కేటీఆర్ బామ్మర్ది ఫాంహౌజ్‌లో గంజాయి, డ్రగ్స్‌తో దొరికాడు. ఇలా కేటీఆర్ చుట్టు పక్కన ఉన్న వాళ్లంతా గంజాయి బ్యాచ్చే.. టెస్టుల కోసం రక్తం, జుట్టు ఇస్తా అని సవాల్ విసిరిన కేటీఆర్ మాటమార్చి కోర్టుకు పోయి ఆర్డర్స్ తెచ్చుకున్నాడు అని ఎద్దేవా చేశారు. 'కేసీఆర్ మా రాజకీయ ప్రత్యర్థి, ఆయన ప్రతిపక్ష నేతగా చేయాల్సింది చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ వస్తే ఏ అంశంపైనైనా చర్చకు సిద్ధం'. అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలు అవినీతి అంశాలను ప్రస్తావించారు.

## బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆరే

2014కు ముందు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ కల్పిస్తే, దాన్ని 23 శాతానికి తగ్గించింది కేసీఆరే అని ఆరోపించారు. బీజేపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కే లక్ష్మణ్‌కే ఈ బిల్లు, ఆర్డినెన్స్‌పై అవగాహన లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం త్వరలో మహారాష్ట్రకు వెళ్తానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తుమ్మిడి హట్టి ప్రాజెక్ట్ కోసం మహారాష్ట్రలో పర్యటిస్తాననీ, అక్కడి ప్రభుత్వంతో మాట్లాడతామనీ అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీలో ఏ విషయంలోనూ ఏకాభిప్రాయం లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేటీఆర్ నాయకత్వాన్ని కవితే ఒప్పుకోవడం లేదన్నారు. ఇండ్లలోనే వాళ్లకు విలువలేదనీ, ఇక ప్రజలకు ఏం చెప్తారని ఎద్దేవా చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం



చేశారు. ఈ విజయాన్ని సహించలేని వాళ్ళు ఎస్సీ వర్గీకరణ, కుల గణన సర్వేపై కూడా ఇలాంటి విమర్శలే చేశారని గుర్తుచేశారు. కానీ వారి అంచనాలకు మించి అన్నింటినీ విజయవంతంగా చేసి చూపించామని చెప్పారు. కోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధం అవుతున్నామని తెలిపారు. దానికోసమే 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ తెస్తున్నామన్నారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదనీ, తెలంగాణ అభివృద్ధి అంశాలపై ఎజెండా పెట్టుకొని పిలిస్తే మంత్రులు, అధికారులను పంపిస్తామనీ, అవసరమైతే తాను, డిప్యూటీ సీఎం కూడా వెళ్తామని చెప్పారు. ఇది ఫెడరల్ వ్యవస్థని మేం ముందునుండి చెబుతున్నామనీ, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆర్ఎస్ఎస్ స్థాపించిన మహారాష్ట్రలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయి. మొదట ఈ మూడు రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు తొలగించి, కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్‌రెడ్డి తెలంగాణలో రిజర్వేషన్లపై మాట్లాడాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో తెలంగాణ భవిష్యత్ నీటి అవసరాల కోసం స్పష్టమైన రోడ్ మ్యాప్ తమదగ్గర ఉన్నదని రేవంత్‌రెడ్డి తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్‌లో ఉన్నవి, కొత్తగా చేపట్టే ప్రాజెక్ట్ లు, నీటి కేటాయింపులు సహా అన్నింటినీ, ఇకపై నూతన కమిటీ చూస్తుందని తెలిపారు. ఈ కమిటీలో పరిష్కారంకాని అంశాలను సీఎంల స్థాయిలో చర్చిస్తామన్నారు. ఇచ్చంపల్లి–కావేరి వయా శ్రీశైలం నదుల అనుసంధానం అంశం కేంద్రం ప్రతిపాదించిం దని చెప్పారు. 'మేం ఇంజనీర్లం కాదు. రాజకీయ కార్యనిర్వాహకులం. సాంకేతికంగా, చట్టాలు అనుమతిస్తే ముందుకెళ్తాం. భవిష్యత్ అవసరాలు, సమాజంలో మార్పులు, సాంకేతికతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటాం' అని చెప్పారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతిక వైభవ ప్రతీకలు

### అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఆషాడమాస బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని మూసాపేట్ లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం కమిటీల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఆలయ చైర్మన్ ఆర్కె ఎల్లేష్ యాదవ్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామా దేవతలకు బోనాలు సమర్పించడం దేశంలోనే మనదైన ప్రత్యేకత అని అన్నారు. బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందడం వందల ఏండ్ల నుండి వస్తున్న సంస్కృతిక సంప్రదాయ పరంపర భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో రాష్టంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరనన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు జోజోమ్మ, ఐఎన్ టియూసి అధ్యక్షులు నరసింహ యాదవ్, తూము మనోజ్, తూము శైలేష్, రాము, టీంకు, తోట రాజు, సప్పిడి భాస్కర్, మల్లేష్ యాదవ్, సప్పిడి వినీత్, కర్రేమ్మ, సప్పిడి జగన్, వినోద్, సంతోష్, అఖిలేష్, శ్రీను, ఆలయకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాండి ఫ్యాషన్ స్టోర్, స్పోర్ట్స్ స్టోర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన సాండీ ఫ్యాషన్స్ మెన్స్ వేర్, సాండి స్పోర్ట్స్ ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జగద్గిరిగుట్ట సిఐ నరసింహ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్టోర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఏర్పాటు చేసుకున్న ఫ్యాషన్ స్టోర్ మంచి బిజినెస్ జరుపుకొని దినదిన అభివృద్ధి చెందుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనీల్ రెడ్డి, వెంకట్ నాయక్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, ఆదర్శ్, మహేష్. ఆకాష్, శివప్రసాద్ కుంచెల, వల్లేపు మోసెస్, అజయ్ , శివ, గంగాధర్, రంజిత్, పుష్పందర్, చక్రి, నాని,మైపాల్ రెడ్డి, మనోజ్, శ్రీకాంత్, జయంత్, చిన్న, జోయల్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# పెండింగ్ ఎక్సిగ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలి

### కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్సిగ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఖురేషి ని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకట నరసయ్య కలిసి వివరించామని తెలిపారు. ఈ సందర్భంగా 14 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో బాధితులతో నిరాహార దీక్షలు చేసిన విషయం వారి దృష్టికి తీసుకెళ్లాం మని త్వరగా ఇచ్చేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని వారు చెప్పారని తెలిపారు.వారితోపాటు టాడి కార్పొరేషన్ ఎండి ఉదయ ప్రకాష్ ని కలిసామని సేఫ్టీ కిట్టు లు వృత్తి చేసే వారందరికీ త్వరగా ఇవ్వాలని, వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన తక్షణ సహాయం వెంటనే ఇవ్వాలని చెప్పామని తెలిపారు.



# పోచమ్మ తల్లిని దర్శించుకున్న బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి మూసాపేట్ లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా బోనాల జాతర కు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం ఉదయం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షలకు పాత్రులైన తెలంగాణ రాష్ట్ర కార్మికులు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ జాతర (బోనాల) మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ లొని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యుడు కిషోర్ కుమార్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని బోనాల జాతర సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ బోనాల జాతరలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , భోగాది వెంకటేశ్వరరావు, పండుగ సూర్య, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, దేవాలయ కమిటీ సభ్యులు బి .శ్రీనివాస్ , నర్సింగ్ యాదవ్ , మల్లేష్ యాదవ్ , ఏ . ప్రభాకర్ , ఈశ్వర్ ,సురేష్ , ఆంజనేయులు, విష్ణు , తుకారం , గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివారెడ్డి జన్మదిన వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ ఇండస్ట్రియల్ న్యూ కోపరేటివ్ ట్రాన్స్పోర్ట్ సర్వీస్ అధినేత శివారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు.మిత్రులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులకు ఐక్యత కోసం పనిచేస్తానని ఆయన అన్నారు. కార్మికులకు ఎటువంటి సమస్య ఎదురైన తాను ముందుండి సమస్య పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవనర్ కాలనీ జనరల్ సెక్రెటరీ ఆర్కే రాజు,శివాలయం మాజీ చైర్మన్ కుక్కల రాము, ముదిరాజ్, తుల్జా భవాని క్లాత్ ఎంపోరియం యజమాని బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం సంగీత్ నగర్, దాతలు దివంగత మాధవరం సుదర్శన్ రావు జ్ఞాపకార్థం శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి ఆలయం సింహ ద్వారం నిర్మించారు. మాధవరం అభిలాష్ రావు పాల్గొని నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొమ్ము సత్తయ్య, ఆలయ అధ్యక్షులు కొమ్ము రాజు, రాజ్ కుమార్, శివశంకర్, చావ రవి, దేవేందర్, నారాయణ, చందు కిష్టయ్య, గోవిందు, శంకర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు..



# శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల ఉత్సవాలు..

### ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు దంపతులు...



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఆషాడ మాస సందర్భంగా కూకట్ పల్లి గ్రామంలో గల శ్రీ సప్తమాత్రిక సహిత శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం లో జరిగిన బోనాల మహోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సు లు తీసుకున్న వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు. ఈ కార్యక్రమంలో రామాలయం మాజీ చైర్మన్ తులసి రావు,అశోక్, పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ఎస్ ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కేపిహెచ్‌బిలో నూతనంగా మమ్మీస్ కిచెన్ ప్రారంభం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కెపిహెచ్ బి కాలనీ మూడవ ఫేస్ లో నూతనంగా ప్రారంభించిన మమ్మీస్ కిచెన్ ను ప్రారంభించిన సూర్య ఉదయం పత్రిక ఎడిటర్ భాషా, కెపిహెచ్ బి కాలనీకి చెందిన ఎస్ ఎన్ రెడ్డి భవన నిర్మాణ భాగంలో ఉండంగా మమ్మీస్ కిచెన్ తో కొత్త రంగంలోకి అడుగుపెట్టిన ఎస్ఎన్ రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. మిత్రులు మాట్లాడుతూ ఫుడ్ రంగంలో ఎంతో రుచికరమైన వంటకాలు ప్రజలకు అందిస్తూ వారి మన్నెలు పొందాలని అలాగే ఈ రెస్టారెంట్ దినదిన అభివృద్ధి చెందాలని, అభినందించారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా రాజకీయ నాయకులు శ్రేయోభిలాషులు మీడియా మిత్రులు, దండోరా పత్రిక ఎడిటర్ నర్సింహా, శ్యామ్ సుందర్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
18-07-2025


## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖలు కాదు..

# ప్రణాళికతో రావాలి

- కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే
- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్



హైదరాబాద్,జూలై17 : కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్‌ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధానించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచిన ప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా? అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి? హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటున్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చా నని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్య మన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్న ప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరించానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ– చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయ పడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినేటె–డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్‌ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయితీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## హంద్రీనీవా ప్రాజెక్టుతో

# రైతులందరికి మేలు

- ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు
- రాయలసీమకు నీరివ్వడమే మా లక్ష్యం
- సీమ కరువు కాటకాలు తెలిసిన వ్యక్తిని
- ఎన్టీఆర్ ఆలోచనలో పుట్టిందే హంద్రీనీవా
- గత ఐదేళ్లు జగన్ ఏమీ చేయలేదని విమర్శలు
- మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటి విడుదల చేసిన సిఎం చంద్రబాబు





కర్నూలు,జూలై17 : రాయలసీమకు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో సీఎం పర్యటించారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశువులను కాపాడిన పార్టీ మాది. రాయదుర్గంఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. సీమ చరిత్రను తిరగరాయాలని ఎన్టీఆర్ తొలిసారి ఆలోచించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆయన ఆశయాలను తెదేపా నెరవేర్చింది. రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకి నీళ్లు ఇస్తానని ఆనాడు ఎన్టీఆర్ చెప్పారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్ల వచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం. తొలి దశలో 1.98 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వస్తుందని బాబు అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఐదేళ్ల పాటు– రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటా. రాయలసీమకు రూ.2 వేల కోట్లు– కూడా వైకాపా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాకు కనీసం రూపాయి ఖర్చు పెట్టారా? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. మా హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయి. నదుల అనుసంధానం జరగాలనేది నా జీవిత ఆశయం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే ధైర్యం వచ్చింది. శ్రీశైలం నుంచి ఎస్‌ఆర్‌బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాల్వలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాల్వ వెళ్తుంది. గాలేరు– నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుందని అన్నారు. రాజకీయాలు సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. క్లైమోమోర్ మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపోయాయి. రాయలసీమ లో అన్ని రకాల వనరులు ఉన్నాయి. మంచి రోడ్లు ఉన్నాయి. ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైకాపా హయాంలో ఐదేళ్లపాటు– ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ రోడ్లను అందంగా మారుస్తాం. చెప్పిన ప్రతిమాట నిలబెట్టు–కుంటు–న్నానా? లేదా? గత ప్రభుత్వం పింఛను రూ. వెయ్యికి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంది.

## దమ్ముంటే చర్చకు రా లేకుంటే

# ప్రభుత్వంపై అబద్ధాలు మాట్లాడటం మనుకో



**ప్రశాంత్ రెడ్డికి మానాల మోహన్ రెడ్డి హెచ్చరిక**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

దమ్ముంటే చర్చకు రా... లేకుంటే ప్రభుత్వంపై అబద్ధాలు మాట్లాడటం మనుకో అని బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు, కేటీఆర్ అధికారం పోయిన నుంచి అబద్ధపు మాటలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అవమానిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అధికారం పోగానే మతి స్థిమితం కోల్పోయి పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు కేటీఆర్ అబద్ధపు మాటలు మాట్లాడుతున్న విధంగానే జిల్లాలో ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని అవమానించే విధంగా తప్పుడు మాటలు మాట్లాడుతూ అబద్ధాలు ప్రజలకు చెప్తున్నాడని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి ప్రశాంత్ రెడ్డికి కనువిప్పు కలిగించడానికి ఈరోజు మేము వేల్పూర్ గ్రామంలో కనువిప్పు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని మోహన్ రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నోసార్లు పత్రిక ముఖంగా ప్రశాంత్ రెడ్డికి గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమ పథకాలు చేసిన అవినీతి గురించి పైన అదే విధంగా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పైన చర్చకు రావాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన ప్రశాంత్ రెడ్డి రాకపోవడంతో ప్రెస్ క్లబ్ లో విలేకరుల ఆధ్వర్యంలో బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని లేఖ ఇచ్చినా బహిరంగ చర్చకు ప్రశాంత్ రెడ్డి రాలేదని, ప్రశాంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉంటే నిజంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేసింది అని భావిస్తుంటే ఎందుకు చర్చకు రావడం లేదు అని మానాల మోహన్ రెడ్డి చర్చించారు. ముఖ్యంగా ఈరోజు వేల్పూర్ గ్రామంలో ప్రశాంత్ రెడ్డికి కనువిప్పు కార్యక్రమం ఏర్పాటు చేయడానికి ముఖ్య కారణం ఇటీవల ప్రశాంత్ రెడ్డి వేల్పూర్ మండలంలో గల్ఫ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు అండగా ఉంటానని చెప్పి ఉండడం లేదు అని తప్పుడు మాటలు మాట్లాడడం జరిగిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం వివిధ దేశాలలో ఇబ్బందులు పడుతూ మరణిస్తున్న గల్ఫ్ బాధితుల కొరకు ఎన్ఆర్ఐ సెల్ ను ఏర్పాటు చేసి సహాయమందిస్తుందని, అందులో భాగంగా ఇప్పటికే జిల్లాలో 55 మందికి అదేవిధంగా ప్రశాంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో 18 మందికి కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ బాధిత సహాయం అందించడం జరిగిందని, వీటన్నింటిని ఆధారాలతో ప్రశాంత్ రెడ్డికి చూపించి ఆయన కన్నులు తెరిపించడానికి ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. ప్రజలకు వాస్తవం తెలియజేయడానికి వెళుతున్న నన్ను పోలీసులు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం అనే పేరుతో వెళ్నానీవ్వడం లేదు అని ఇలానే నిర్బంధిస్తే ప్రజలకు వాస్తవం ఇలా తెలుస్తుంది అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ప్రశాంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే నీతి నిజాయితీ ఉంటే పది సంవత్సరాలలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పైన ప్రజలకు ఇచ్చిన హామీలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడేకాల భూమి, పెంచిన ఆర్టీసీ చార్జీలు, విద్యుత్ ఛార్జీలు, నిరుద్యోగ యువతకు 3000 మృతి అంశాలపై చర్చకు రావాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన నేను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, సన్నబడ్లకు బోనస్ వాటి విషయాలపై చర్చకు సిద్ధంగా ఉన్నానని ప్రశాంత్ రెడ్డి చర్చకు రావాలని మానాల మోహన్ రెడ్డి సవాల్ చేశారు. బహిరంగ చర్చకు రాకుండా మొకం చేస్తున్న ప్రశాంత్ రెడ్డి మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు మాటలు మాట్లాడుతూ ఆరోపణలు చేస్తే టిఆర్ఎస్ నాయకులను ప్రశాంత్ రెడ్డిని గాని బయట తిరుగనీయకుండా గ్రామ గ్రామాన తరిమికొట్టే కార్యక్రమం తీసుకుంటామని మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, మాజీ కార్పొరేటర్ రోహిత్, మాజీ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, జిల్లా ఫిషర్మెన్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పంచారెడ్డి చరణ్, దత్తాద్రి, మణికంఠ, హరీష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

- పునరుత్పాదక ఇంధనాలపై సహకారం
- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ

హైదరాబాద్,జూలై17 : పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యు దుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు– చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ–, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటు కు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండి యా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷–లాంట్లు–, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నాయన్నారు. తెలం గాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ–, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరే జ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజె క్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మా ణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందు కోసం ముఖ్యమంత్రి ప్రత్యే కమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999